ప్రజాశక్తి
సోమవారం 23 సెప్టెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి క్యారమ్స్ ఆటల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ ఆటల పోటీలను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ , క్రీడా పోటీల కమిటీ నాయకులు ఎంసి అచ్చయ్య ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి 36 మంది ఉపాధ్యాయులు పోటీపడ్డారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీనివాసులు వ్యవహరించారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శు లు కె.నాగిరెడ్డి, ఎస్.కె.భాజావలి, ఈ.బాలరాగయ్య, ఎన్. మధుసూదన్ రావు, ఎస్.సురేంద్రబాబు ,జిల్లా కమిటీ సభ్యులు షేక్ జమీర్ అహ్మద్, రూరల్ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఉన్నారు.

కావలి రియల్ దందాల్లో..

సామాన్యులే సమిధలు..!

కావలిలో వైసిపి నేతలు చేసిన రియల్ దందాల్లో ఇప్పుడు సామాన్యులు సమిధులుగా మిగలనున్నారు.. ప్రభుత్వ భూములు తమ లే అవుట్లలో కలిపి ప్లాట్లు వేసి అమ్మేశారనే ఆరోపణలున్నాయి. స్థానిక అధికారపార్టీ నేతల అంగ, అధికార, అర్థ బలం చూసుకొని కొందరి వ్యక్తులు భారీగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేశారు. అప్పటి రెవెన్యూ, మున్సిపల్, రిజిస్టర్, నుడా అధికారుల చేతగాని తనంతో సుమారు 120 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అమ్మేశారని తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ చేసి, వైసిపి నేతలు, అందుకు సహకరించిన అధికారులు, అంతా బాగున్నా ఇక్కడ అప్పులు చేసి, బ్యాంకు రుణాలు తీసుకొని సొంత ఇంటికోసం స్థలాలు కొనుగోలు చేసిన మధ్యతరగతి జీవులు, ఉద్యోగులు, చిరువ్యాపారులు సమిధులుగా మారుతున్నారని తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు సుమారు 70 ఎకరాల్లో ఉన్న పాట్ల వారికి నోటీసులు జారీ చేసి, ప్రభుత్వ స్థలమని నోటీసు బోర్డు పెట్టినట్లు తెలుస్తోంది. తమ పరిస్థితి ఏమిటని లబోది బోమం టున్నారు. అధికారులు బెల్లంకొట్టిన రాయిలా ఉన్నారి తెలుస్తోంది. ఈ విష యంలో వైసిపి, టిడిపి నేతలు దొంగాట ఆడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధి కారులు జోక్యం చేసుకొని స్థలాలు కొనుగోలు చేసిన వారిని ఆదుకోవాల్సి ఉంది.

○120 ఎకరాలు, 2,400 ప్లాట్లు ప్రశ్నార్థకం
○నోటీసులు జారీ, స్వాధీనానికి సన్నాహాలు
○వైసిపి, టిడిపి నేతల దొంగాట

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కావలి నియోజకర్గం ఇప్పుడు రాజకీయంగా, రియల్ ఎస్టేట్ వ్యాపార పరంగా జిల్లాలో హాట్ టాపిక్ మారుతోంది. జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగాయి. అందులో కొందరు ఎంఎల్ఎలు లాభపడ్డారు. న్యాయపరంగా భూమి కొనుగోలు, అమ్మకాలు జరిగితే ఎవరికీ ఇబ్బంది లేదు. కావలి నియోజకవర్గంలో 2019 నుంచి 2024 వరకు వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున అక్రమాలు పాల్పడ్డారనే విమర్శలు వచ్చాయి. తాజాగా ప్రభుత్వం మారడంతో కొన్ని విషయాలు బయటకొచ్చాయి. కావలి నియో జకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రామా యపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం తోపాటు, భారీ పరిశ్రమలు వస్తున్నాయి. మరో ఐదేళ్లలో ప్రస్తుతం ఉన్న కావలి మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలుస్తోంది. దీనిని అసరా చేసుకొని భారీగా రియల్ ఎస్టేట్ చేశారు. ఒక అంచనా ప్రకారం రూ 600 కోట్ల వ్యాపారాలు చేశారనే ప్రచారం సాగుతోంది. అధికారం అడ్డంపెట్టుకొని వైసిపి నేతలు కొందరు ప్రభుత్వ భూములను, తమ వెంచర్లల్లో కలిపేశారని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. అందుకు సంబం ధించిన రికార్డులు చూపుతున్నారు. అప్పులు ఈ నాయకులు ఏం చేస్తున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదు. ఆ సమయంలో పనిచేసిన అధికారులందరూ తమ వాటాలు తీసుకున్నారనే ప్రచారం సాగుతోంది. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ప్రభుత్వ భూమి 120 ఎకరాలు ఆక్రమించారని చిలకపల ఎకులు పలు కుతున్నారు. గత ఐదేళ్ల ఏం చేసారో చెప్పడం లేదు.

120 ఎకరాలు
2400 ప్లాట్లు..

కావలి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రభుత్వ భూమి 120 ఎకరాలు ఆక్రమించారని రెవెన్యూ, మున్సిపల్ అధికారులే చెబుతున్నారు. ఇందతా ఒక్కచోట లేదు. ప్రయివేటు భూముల ఎన్నచోట్ల అడ్డం వచ్చిన కాలువలు, గుంటలు, ఇతర భూములు ఆక్రమించి లేవుట్స్ వేశారని తెలుస్తోంది. వేయడం కాకుండా అమ్మకాలు చేశారు. కావలి పట్టణ పరిధిలో అంకణం రూ 3 లక్షలుండగా, చుట్టుపక్కల అంకణం రూ 1.5 లక్షల చొప్పున వైసిపి నేతలు అమ్మకాలు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మద్దూరుపాడు, అముదాలదిన్నె, కొన దిన్నె, ముసునూరు, గౌరవరం, బుడంగుంట ప్రాంతాల్లో అక్రమాలు పాల్పడినట్లు తెలుస్తోంది. కొనదిన్నె గ్రామంలో గిరిజనుల భూములు సైతం అక్రమించి పాట్లు తయారుచేశారని సమాచారం. మొత్తం లేవుట్లల్లో అకడక్కడా ప్రభుత్వ భూమి ఉంది. ఎకరానికి సుమారు 20 పాట్లు వేశారు.ఈ లెక్కన 2400 పాట్లు అమ్మకాలు చేశారని తెలుస్తోంది. దీని విలువ కోట్లలో ఉంది. ప్రస్తుతం అధికారులు 70 ఎకరాల్లో లెక్కలు తీశారు. మరో 50 ఎకరాలు వివరాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో బోర్డులు పెట్టారు. వందలాది మందికి నోటీసులు జారీ చేశారు. అప్పులు చేసి, బ్యాంకు రుణాలతో ప్లాట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, చిరువ్యాపారుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వ భూమి కావలి నగరంలో 70 ఎకరాలు ఆక్రమించారని అధికారులు లెక్కలు చెబుతున్నారు. జె. మహేంద్ర, 34. 87 ఎకరాలు, మన్నెమాల సుకుమార్‌రెడ్డి 25.01 ఎకరాలు, వి. చెన్నకేశవులు నాయుడు 4.56 ఎకరాలు, జి. సుబ్రమణ్యం 2.75, కోట శ్రీనివాసులురెడ్డి 9.73, ఇంకొలు మరణారెడ్డి 0.42 ఎకరాలు అక్రమించారని చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా సీరియర్ చర్యల్లోకి వెళ్లకుండా టిడిపి నేతలు, వైసిపి నేతలు దొంగాట ఆడుతున్నారని ప్రజల్లో చర్చసాగుతొంది. వాస్తవాలు బయటె ఎట్టడానికి వంద రోజులు సరిపోలేదా ఇందులో ఏమైనా రాజకీయ నాటకాలు న్నాయా అర్థం కాని పరిస్దితులున్నాయి. ఇదిలా ఉంటే వైసిపి కీలకనేత ఒకరు టిడిపిలో చేరడానికి సన్నాహాలు చేస్తున్నారనే ప్రచారం సాగుతొంది. ఉన్నతాధికారులు ఏం చేస్తారో చూడాలి..

ప్రభుత్వ భూమి అక్రమించారన్న అధికారుల వివరాలు

1. పేరు	కాలువులు	గుంటలు	అసైండ్	మొత్తం
జె. మహేంద్ర	23.57	8.93	2.37	34.87
ఎం.సుకుమార్‌రెడ్డి	13.76	6.93	3.53	25.01
వి.చెన్నకేశవులునాయుడు	4.56			4.56
జి, సుబ్రమణ్యం	2.75	-	-	2.75
కోట, సుబ్రమణ్యం	2.39	-	7,94	9.73
ఐ. రమణారెడ్డి	0.42	-	--	0.42
మొత్తం	47.03	15.86	12. 44	77.34

ప్రశ్నార్థకంగా మారిన ప్లాట్లు

పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను ప్రారంభించాల్సిందే..!

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి -ముత్తుకూరు

కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ను పున:ప్రారంభించాల్సిందేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పోర్టు టెర్మినల్‌ను ప్రారంభించాలని కోరుతూ ఐజీవిఐ సిఐటియు ఆధ్వర్యంలో మండలంలో జాతా చేపట్టారు. ఆదివారం ముగింపు సందర్భంగా మండల కేంద్రం ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ను వేరే ప్రాంతానికి తరలించడం వల్ల పోర్టులో ఆర్థిక కార్యకలాపాలు తగ్గాయన్నారు. ఫలితంగా కార్మికులు ఉపాధిపై ప్రభావం పడిందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే పోర్టు టెర్మినల్‌ను పున:ప్రారంభించి పోర్టు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పాలకులు రాజకీయ విమర్శలు చేసుకుంటూ కంటైనర్ టర్మినల్‌ను దూరం చేశారన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం కంటైనర్ టెర్మినల్ ప్రారంభించాల్సిందేనన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ టెర్మినల్ లేని కారణంగా డర్టీ పోర్టుగా మారిపోయి వాతావరణంలో ఏర్పడే సమస్యల వల్ల చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్యం భారినపడుతున్నాయన్నారు. వెంటనే కంటైనర్ టెర్మినల్‌ను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గడ్డ అంకయ్య, సిఐటియు కష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ అధ్యక్షులు నక్క రాదయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజా, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రామారావు, ఆనంద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం..

ప్రజాశక్తి -నెల్లూరు

వైసిపి కార్యకర్తలకు ఎళ్లవేళాలా అందుబాటులో ఉంటామని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భరోసానిచ్చారు. వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నెల్లూరులోని ఎంసిఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మంత్రి అనీల్ కుమార్, నెల్లూరు నగర నియోజ కవర్గ ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఆ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ మంత్రి అనిల్‌కుమార్ మాట్లాడుతూ కొంత మంది స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీని వీడి వెళ్లిపోయారని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏనాడు రాజకీయ కక్షలకు పోలేదని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

పార్టీని ఎంత మంది వీడిని ఎటువంటి నష్టం లేదని, కొత్త వారికి అవకాశం కల్పిస్తా మన్నారు. ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు తీసుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. టిడిపి అధికారం లోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. నియోజ కవర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన అందు బాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. మాజీ మంత్రి అనిల్ కుమార్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్‌ను సన్మానించారు.

సిపిఎం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :తోటపల్లిగూడూరు మండలం పే డూరు సిపిఎం శాఖ మహాసభ సం దర్భంగా ఆదివారం సిపిఎం జండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం పేడూ రు శాఖ కార్యదర్శి ఈపూరు లక్ష్మ య్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం పేడూరు శాఖ మహాస భని టీపీ గూడూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేగురు వెంక య్య ప్రారంభించారు. మండల కమిటీ సభ్యులు కాల్తీ రెడ్డి రవణమ్మ, పచ్చ మధు, మారుబోయిన రాజా, పేడూరు శా ఖ సభ్యులు మోచర్ల రాధయ్య, ఆ నంద్, మన్నూరు శివయ్య, వెంకట శేషయ్య, వెంకటేష్, యాక్సిలరీ స భ్యులు బొచ్చు చిన్నయ్య, ఎస్.కె అ జ్మా, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంబేటి రవి, తూపిలి శేఖర్, పాలె పు పద్మమ్మ ఎస్.కె కరిముల్లా, ఈ దురు జానకిరాం, తదితరులు పా ల్గొని పేడూరు శాఖ మహాసభను జయప్రదం చేశారు.

చిత్రకారుడికి సన్మానం

నెల్లూరు : అక్కినేని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ కటౌట్ల ఆర్టిస్ట్ కల్పన ఆర్ట్స్ ఆంధోనిని సత్కరించారు. ఆంధోని అక్కినేని కటౌట్లకు ప్రసిద్ధి చెందిన ఆర్టిస్టుగా ఉంటూ రాష్ట్రమంతా మంచి గుర్తింపు పొందారు. అక్కినేని నాగార్జునకు వ్యక్తిగతంగా తెలుసు. నెల్లూరు జిల్లా అక్కినేని అభిమానులైన బొగ్గవరపు శ్రీమన్నారాయణబాబు, టి.వి.యాంకర్ సింగంశెట్టి మురళీమోహా న్‌రావు, అంజాద్ బాషా, కుమార మంగళం రాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సీనియర్ అభిమాని శ్రీమన్నారాయణ మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో తాత- మనవడు మృతి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పుటూరు పెదకొండయ్య (పొడుగు నాయుడు) (73) ఆయన మనవడు దినేష్(10) ఇద్దరు మతిచెందారు. ఈ ఘటన విజయవాడ సిటీలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో జరిగింది. శనివారంరాత్రి 7 గంటల సమయంలో టిప్పర్ ఢీకొట్టడంతో మనవడు దినేష్ అక్కడికక్కడే మరణించారు. తీవ్ర గాయాలైన పెద కొండయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి మృతదేహాలను ఆదివారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. నేడు అంత్యక్రియలు జరప నున్నారు. అయ్యవారిపల్లి టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పుటూరి పెద్ద కొండయ్య మృతిచెందడంపై ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మాదాల. లక్ష్మీనరసింహం, మాలకొండ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల.భాస్కర్ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెదకొండయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

అందుబాటులో ఆధునిక వైద్య సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు :నేటి ఆధునిక యుగంలో మేధాశక్తిని ఉపయోగించి మధుమేహం, రక్తపోటు వంటి అనారోగ్యసమస్యలను అధిగమించేందుకు ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని,సద్వినియోగం చేసుకోవాలని డయాబెటాలజిస్టులు పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని మినర్వా హోటల్లో ప్రముఖ డయాబెటాలజిస్టు డాక్టరు పావులూరి మాధవ్ అధ్యక్షతన 33వ ఆంధ్రప్రదేశ్ డయాబెటిస్ ఫెడరేషన్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు హైదరాబాదు నుంచి ప్రముఖ వైద్యులు పి.వి.రావు, డాక్టరు సంజయ్‌రెడ్డి, డాక్టరు సిహెచ్ వసంతకుమార్, చెన్నయ్ నుంచి డాక్టరు జి.విజయ్‌కుమార్, డాక్టర్ విజయ్ విశ్వనాధ్, డాక్టరు ఎస్ఎన్ నరసింగన్,బెంగళూరు నుంచి డాక్టరు జి.క్రిష్ణశేషాద్రి, డాక్టరు కె.ఎం .ప్రసన్నకుమార్ పాల్గొని తమ అనుభవాలను వివరించడంతోపాటు సదస్సులో పాల్గొన్న సహచర వైద్యుల అనుమానాలను నివృత్తి చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టరు వేమిరెడ్డి రాధికారెడ్డిని ఘనంగా సన్మానించారు.



వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఏ.సి సుబ్బారెడ్డి స్టేడియం నందు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి వివేకానంద వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.3 లక్షల చెక్ ను అందజేశారు. ఆదివారం ఏసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరిగిన ఓ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ఈ చెక్కును అందజేశారు.

శాంతిభద్రతలకు ప్రాధాన్యం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజ కవర్గంలో శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొ న్నారు. ఎంఎల్ఎ సూచన మేరకు కందుకూరు పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణం మండపంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ఆదివారం కందుకూరు పోలీసులు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావే శానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. ఆర్యవైశ్యుల్లో తనకు మిత్రులు, ఆప్తులు ఎంతో మంది ఉన్నారన్నారు. పట్టణంలో ఎటువంటి దొంగతనం జరిగిన వెంటనే దానిని గుర్తించేందుకు అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గాయత్రి జ్యువెలరీలో జరిగిన దొంగతనం కేసులో కష్టపడి దొంగలను పట్టుకున్న కందుకూరు సిఐ వెంకటేశ్వరరావును వారి సిబ్బందిని అభినందించారు. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్క వ్యాపారస్తుడు, పట్టణంలో నివసించే పౌరులు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఒక శాసనసభ్యులు ఇలా సమావేశాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. పట్టణ ఎస్ఐ సాంబశివయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరూ శాంతి భద్రతల విషయంలోనూ, ట్రాఫిక్ విషయంలోనూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. వి.పి.జి జ్యువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా సీసీ కెమెరాలు కోసం 50 వేల రూపాయల అందిస్తానని తెలిపారు. తొలుతు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎంఎల్ఎ నాగేశ్వరరావును సభా నిర్వాహకులు, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య ప్రముఖులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్, పబ్బిశెట్టి వరదరాజా,చక్కావెంకట కేశవరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట నరసింహం ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

'ఏచూరి' ఆశయాలను కొనసాగిద్దాం : విటపు

ప్రజాశక్తి-కందుకూరు :లౌకికవాది, పోరాటయోధుడు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తీరని లోటు అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభ కందుకూరులోని యుటిఎఫ్ ఆఫీసులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్‌కెసల్మా అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం ఎం.మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లౌకికవాది, పోరాటయోధుడు సీతారాం ఏచూరి మృతి తీరని లోటు అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పట్ల అవగాహన, కమ్యూనిస్టు పార్టీలో అంకితభావంతో కింది స్థాయి నుంచి జాతీయ కార్యదర్శిగా ఎదగడం గొప్ప విషయమన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఏకం చేయటంలో ఆయన కీలక పాత్ర వహించారని కొనియాడారు ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. .ఎం.మోహన్ రావు మాట్లాడుతూ ఏచూరి మరణం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అన్నారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని , బహుముఖ ప్రజ్ఞశాలిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సంతాప సభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, తదితరులు

ఉలవపాడు : సిపిఎం ఉలవపాడు శాఖ ఆధ్వర్యంలో స్థానిక బోర్డు స్కూల్లో సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు. శాఖా కార్యదర్శి కార్యదర్శి ఏలూరి నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జివిబి కుమార్ మాట్లాడారు. దేశ రాజకీయాల్లో ఏచూరి చెరగని ముద్ర వేశారన్నారు. సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్. డి. జహీర్,చీమటా. శ్రీను వాసులు,చేవూరు వెంకటేశ్వర్లు, పొట్లూరు లక్ష్మయ్య, రాపూరి మీరయ్య,సిఐటియు మండల నాయ కురాలు సి. హెచ్. ఇందిరావతి, అంగన్వాడీలు తిరుపతమ్మ,కోటేశ్వరమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఉలవపాడులో..

పలువురు టిడిపిలో చేరిక

నెల్లూరు :వంద రోజుల ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి అనేక మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి వస్తున్నారని, ఇది ఎంతో శుభపరిణామమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలియజేశారు. ఆదివారం నగరంలోని విపిఆర్ నివాసంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయితీకి చెందిన ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజతో సహా ఏడుగురు వైసిపి కౌన్సిలర్లకు పసుపు కండువా కప్పి వేమిరెడ్డి దంపతుల సమక్షంలో మంత్రి నారాయణ పార్టీలోకి ఆహ్వానించారు.

నారా లోకేష్ ఆరోగ్య రక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం రూరల్ నియోజకవర్గంలో చేపట్టేందుకు ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.

డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి బదిలీ

ప్రజాశక్తి-నెల్లూరు :డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ అధికారిని తన మాత శాఖ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ నందు రిపోర్ట్ చేయాలని సూచనలు చేశారు. గత మూడేళ్ల పైగా డి ఆర్ డి ఏ పిడి గా సేవలు అందించారు.

చిల్లకూరులో రోడ్డు ప్రమాదం

-ముగ్గురు మృతి -నలుగురికి తీవ్రగాయాలు

-వారి స్వస్థలం కాకుటూరు

నెల్లూరు : తిరుపతి జిల్లా చిల్లకూరు సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలోకారు డ్రైవర్ జగదీష్ (50), బాబు (45), వెన్నెల (మేఘన) (8) అను ముగ్గురు మృతి చెందారు. వెంకట కళ్యాణి మాదవి , లక్ష్మమ్మ , రాధాకుమారి నలుగురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడు బాబుకు ఈ ప్రమాదంలో మరణించిన వెన్నెల (మేఘన) స్వయానా మనుమరాలు. వీరి స్వస్థలం కాకుటూరు అయినప్పటికీ పిల్లల చదువు, ఉపాధి నిమిత్తం వీరు వనంతోపు సెంటర్‌కు సమీపంలోని రాం మ్‌నగర్ ప్రాంతంలో ఓ అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి అరుణాచలం పుణ్యక్షేత్రానికి వెళ్ళి గిరి ప్రదర్శన, దైవదర్శనం చేసుకొనేందుకు ఇన్నోవా వాహనంలో రెండు రోజుల క్రితం బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన జరిగింది.

కందుకూరులో 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం " 3వ రోజు కార్యక్రమం కందుకూరు పట్టణంలో పోతురాజు మిట్ట ప్రాంతంలో ఆదివారం జరిగింది. ముందుగా వార్డు నాయకులు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. పట్టణ పరిధిలోని పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇంటింటికి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు, స్టిక్కర్లును ప్రజలకు పంపిణీ చేశారు. పట్టణ మున్సిపల్ కమిషనర్ కె.అనూష, తాసీల్దార్ ఇక్బాల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, గుండవరపు నరశింహరావు,ఉన్నం వీరాస్వామి వార్డు నాయకులు మంగపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని నరసాపురం దగ్గర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను కావలికి తర లిస్తుండగా పోలీసులు దాడి చేసి ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. మందస్తు సమాచారం మేరకు పెద్దపవని - కావలి మధ్యలో నరసాపురం దగ్గర నుంచి కావలి పట్టణానికి తరలిపోతున్న నాలుగు ఇసుకలోడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టాలని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక 32 వ డివిజన్ సిపిఎం మహాసభ ఆదివారం డైకాస్‌రోడ్డు సెంటర్‌లోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. నూతన సిపిఎం శాఖ కార్యదర్శిగా ఎస్‌కె ఖలీల్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య హాజరై జెండావిష్కరణ చేశారు. సిహెచ్ రమణయ్య అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. 32 డివిజన్లో ఇళ్ల పట్టాల సమస్య, మంచినీటి సమస్య, పెన్షన్లు , టిట్కో ఇల్లు సమస్యలపై నిరంతరం పోరాడాలని శాఖ మహాసభ తీర్మానించినది. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య , కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, కిన్నెర కుమారు ప్రసంగించారు. సిహెచ్ రమణయ్య ,ఎస్.కె షాన్వాస్, ఎస్.కె భరత్ ,ఎస్.కె జిలాని, ఎస్.కె ఫజల్ ,ఎస్.కె భాజవాలి, ఎం పెంచలయ్య ఉన్నారు.

జెండా ఎగురవేస్తున్న నాయకులు

నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 100 మీటర్స్ పరుగు పందెం పోటీల్లో నారాయణ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు పాల్గొని పోటా పోటీగా జరిగిన పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి ప్రథమ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ విజయాన్ని సాధించినందుకు పాఠశాల హెచ్ఎం అనీష్ భాను విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అనీష్ భాను మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు కేవలం చదువులో మాత్రమేకాకుండా, ఆటలోకూడ అత్యంత ప్రతిభను కనబరిచి నిరూపించారని విద్యార్థులను కొనియాడారు.పోటీల్లో ఒకటో స్థానం పొందిన విద్యార్థి జి రిషి, తృతీయ స్థానం పొందిన ఎ. లోహిత్‌ను నారాయణ పాఠశాల ఎజిఎం పెదిరెడ్డి, అర్ఐ విజయలక్ష్మి, డీన్ జాని,ఎఒ అశోక్ పాఠశాల పిఇటి ఎం సాగర్ ఉపాధ్యాయులు అభినందించారు.

కందుకూరులో వర్షం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ప్రాంతంలో గత మూడు రోజులుగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి, రెండు రోజులుగా రాత్రి వేళ వర్షం కురిసింది. ఆదివారం మధ్యాహ్నం నుంచి వర్షపు జల్లులు పడ్డాయి. మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం రాత్రి 8 గంటల వరకు కూడా కురుస్తూనే ఉంది.

పచ్చదనంతో ప్రజారోగ్యం పరిరక్షణ

నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రకృతి సంపదను కాపాడుకుంటూ ఇంటి పరిసర ప్రాంతాలను చల్లని చెట్లతో నింపుకోని పచ్చదనంతో ఉండటం వల్లనే వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధేశించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని కార్పొరేషన్ పరిధిలో ఏ విధంగా నిర్వహిస్తున్నారో కమిషనర్ సూర్యతేజ మాటల్లో...

ప్రశ్న. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధేశించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నగర కార్పోరేషన్ పరిధిలో ఏ తరహాలో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధేశించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను అన్ని డివిజన్ ప్రాంతాల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే పలు డివిజన్ల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నాం. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 20వ డివిజన్ కావేరి నగర్ హనుమాన్ జంక్షన్ ప్రాంతం, 13వ డివిజన్ జగదీష్ నగర్ మున్సిపల్ పార్కు ప్రాంగణంలో మొక్కలు నాటించాం. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా "ఏక్ పేడ్ మాకే నామ్" అనే అంశంపై రూపొందించిన అవగాహనా కార్యక్రమం విశిష్టతను ప్రజలకు వివరిస్తున్నాం. నగర వ్యాప్తంగా మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించి తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని, హరిత విప్లవంలో భాగం కావాలని పిలుపు నిస్తున్నాం.

ప్రశ్న. కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రజలకు ఎటువంటి సేవలు అందజేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీ దృష్టికి తీసుకొచ్చేందుకు ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయి..?

జవాబు. నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగానికి అందిన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. నగర పాలక సంస్థ పరిధిలోని సమస్యల ఫిర్యాదుల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ లైన్ విభాగం ఏర్పాటు చేశాం. ప్రజలు నుంచి ఈ హెల్ప్ లైన్ ద్వారా అందుకున్న ఫిర్యాదులను నిర్ధేశిత సమయంలోనే పరిష్కారం చూపించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 9494018118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల లోపు కార్పొరేషన్ సిబ్బంది దృష్టికి తీసుకురావాల్సి ఉంటుంది. నిర్ధేశించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, సచివాలయ భవనాల్లో ప్రదర్శించి హెల్ప్ లైన్ విభాగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం.

ప్రశ్న. నగర కార్పొరేషన్ పరిధిలో రహదారులు ఆక్రమణలకు గురికావడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికమవుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. నగర వ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని పోలీసుశాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ అంశంపై కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాం. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మౌలిక వసతులపై తీసుకోవాల్సిన చర్యలను నివేదించాలని పోలీసులను కోరాం. వ్యాపార సంస్థలకు సంబంధించి పార్కింగ్ ప్రాంతాలు, ఎక్కువగా ట్రాఫిక్‌జామ్ అయ్యే ప్రాంతాలను గుర్తించి పరిష్కరించేందకు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశాం. ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ నిర్వహణ, ప్రధాన మార్గాలు, కూడళ్ళలో లైటింగ్ మెరుగుదల అంశాలపై పోలీసు అధికారులతో చర్చలు నిర్వహించాం. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో ప్రాణ రక్షణ నిమిత్తం వాహన చోదకులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకతను తెలిపేలా అవగాహన కల్పించాలని కోరారు. నగర వ్యాప్తంగా సిసి కెమెరాల ఏర్పాటును పెంచి, పర్యవేక్షించాలని పోలీసు శాఖకు సూచన చేశాం.

సీతారాం ఏచూరికి నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల ఐద్వా కార్యదర్శి శ్యామలమ్మ పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు చివరి శ్వాస వరకు కృషి చేసిన సీతారాం ఏచూరి జీవితం ఆదర్శమైనదని కొనియాడారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యులు కాసింబి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంపై మంటలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణం పట్టణ ప్రధాన వీధి వైశ్య బజారులో ఓ స్తంభం నుండి భారీగా నిప్పులు ఎగిసి పడటంతో స్థానిక ప్రజలు పరుగులు తీశారు. పట్టణంలో వర్షం పడిన తర్వాత స్తంభంపై నిప్పురవ్వలు ఎడిసిపడ్డాయి. దాంతో అటుగా వెళుతున్న ప్రజలు విద్యుత్ స్తంభంపై భారీగా ఎగిసిన మంటలు చూసి పరుగులు తీశారు. భారీగా నిప్పులు చెలరేగడంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు విద్యుత్ సిబ్బందికి సమాచారం తెలియపరిచారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

మండలంలోని నాయకులు ఎటువంటి అవినీతికి పాల్పడకుండా ప్రజల సమస్యల కోసం కృషి చేయాలని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకులను హెచ్చరించారు. మండలంలోని రేబాల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రతి ఇంటికి తిరిగి 100 రోజుల పాలనలో చంద్రబాబునాయుడు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన పెన్షన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలతో చంద్రబాబు నాయుడుపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా అక్క చెల్లెమ్మలకు ఉచిత సిలిండర్లు రానున్న దీపావళికి ఇవ్వబోతున్నామన్నారు. స్థానిక నాయకుల కోరిక మేరకు విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మరో రెండు వారాలలో కాలువల పూడిక తీసేందుకు రెండు ప్రొక్రెయిన్లను ఏర్పాటు చేస్తామన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ సేవలను ప్రజలందరూ వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, సురా శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్‌పిని కలిసిన ఎంపిటిసి

ప్రజాశక్తి-జలదంకి

కావలి డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీధర్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బుక్కెను అందజేసి అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన అన్నవరం బిట్-2 ఎంపిటిసి కోర్సిపాటి మహాదేవ రెడ్డి, అన్నవరం టిడిపి యువ నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి, బెల్లంకొండ రవిబాబు కలిసి ఘనంగా సత్కరించారు. డిఎస్‌పి పి.శ్రీధర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగం కావాలని ఆయన కోరారు. ఎవరైనా సరే శాంతి భద్రతలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే అటువంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న మాతా పరమేశ్వరీ అమ్మవారి ఆలయాన్ని టిడిపి నాయకులు ఎన్‌డిసిసిబి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి సందర్శించారు. స్థానిక టిడిపి నాయకులు కాకు మధుసూధన్ రావు, ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆ కాలనీవాసులు మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో గాంధీజన సంఘం టిడిపి నాయకులు మానికల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

24న 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఉదయగిరి

'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమం 24వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎడిఎ పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మంగళ, బుధవారాలలో ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ పొలాలను సందర్శించి వ్యవసాయ సాంకేతిక సలహాలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రాలలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వసాయ అనుబంధ శాఖల అధికారులు సమస్యలు చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గం కేంద్రంలో రవాణా శాఖకు సంబంధించి యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత వాహనదారులు పలువురు ప్రజాసంఘాల నేతలు కోరుతున్నారు. ఆదివారం వాహనదారులు మాట్లాడుతూ గతంలో కావలిలో ఉన్న యూనిట్ కార్యాలయాన్ని ప్రాంతీయ రవాణా కార్యాలయంగా ప్రభుత్వం మార్పు చేసి రుద్రకోటలో ఏర్పాటు ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. ఈ మార్పుతో మెట్టప్రాంత వాహనదారులకు మరింతగా తిప్పలు తప్పట్లేదని వాపోయారు. ఉదయగిరి సీతారాంపురం దుత్తలూరు వరికుంటపాడు మండలాలకు సంబంధించి వాహనదారులు లైసెన్సులు, ఫిట్నెస్ కొరకు 110 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రస్తుత పాలకులు కూడా స్పందించి ఉదయగిరి ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు కోసం ఈ ప్రాంత వాహనదారులను ఆదుకోవడానికైనా ఈ ప్రాంతీయ కార్యాలయాన్ని ఉదయగిరిలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

కావలి-కావలి

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జివి చలపతి శర్మ

ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందని యు.టి.ఎఫ్. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, జి.వి.చలపతి శర్మ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో యు.టి.ఎఫ్ కావలి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల మహాసభను నిర్వహించారు. ఈ సభకు మండల అధ్యక్షుడు ముజీబ్ అహ్మద్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి పి.చెన్నక్రిష్ణయ్య నివేదికలను సభాముఖంగా వివరించారు. ముఖ్య అతిథులుగా యు.టి.యఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ విచ్చేసి మాట్లాడారు. ఉద్యమాలతోనే ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరి ష్కారం అవుతాయని ఉద్ఘాటిం చారు. ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయ హక్కులు, సంక్షేమానికి యు.టి.ఎఫ్ చేసిన పోరాటాలను వివరించారు. ఉద్యమానికి, మెరుగైన వసతుల కల్పన కోసం అమరజీవులు చెన్నపాటి, అప్పారి.వెంకటస్వామి, రామిరెడ్డి చేసిన సేవలను, త్యాగాలను గుర్తుచేశారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానాలు చేస్తున్న దశ్యం

నూతన కమిటీ ఎన్నిక : గౌరవ అధ్యక్షులుగా ఎస్.సత్యనారాయణ, అధ్యక్షులుగా ముజీబ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జి.వేణు గోపాల్, కోశాధికారిగా పి.చెన్న క్రిష్ణయ్య తదితరులు ఎన్నికయ్యారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐ.హెచ్.ఎల్ ప్రసాద్, సి.ఆర్.ఎం.లక్ష్మి, పి.మాధవ, తోట.వెంకటేశ్వర్లుతో పాటు అధికసంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు.

రూ.25వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డు ప్రమాదానికి గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్న కమతం సురేంద్రకు ఎస్ఎస్ఎస్‌పి ట్రస్ట్ సభ్యులు ఆదివారం రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కొడవలూరు మండలం యల్లాయ పాలెం గ్రామానికి చెందిన కమతం సురేంద్ర కోవూరు జాతీయ రహదారిపై నెల్లూరుకు వెళ్తుం డగా ప్రమాదవశాత్తు కారు బైక్ ఢీకొని గాయ పడ్డాడని తెలిపారు. ప్రస్తుతం అతనికి ఎడమ చేయి విరిగిందని, ఇంకా కొన్ని గాయాలయ్యాయన్నారు. విషయం తెలుసుకున్న తాము సురేంద్ర ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.

రాష్ట్రంలో ప్రజాపాలన

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వంలో వంద రోజుల పాలన అద్భుతంగా ఉందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కావలిలోని వారి కార్యాలయంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రతో కలిసి ఆదివారం పత్రికా విలేకరులతో సమావేశమయ్యారు. మాలేపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు అభినందనలు తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వటం జరగబోతుందని, పెన్షన్ రూ.4వేలు చేసి ఒక్కరోజులోనే పంపిణీ పూర్తి చేస్తున్నామని తెలియ జేశారు. ఈ వంద రోజుల్లో బ్రహ్మాండమైన పరిపాలన అందించమన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ తమకు దైవంతో సమానమని వారి ఆజ్ఞలు శిరసా వహిస్తామన్నారు. అనంతరం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి టిడిపిలోనే కొనసాగుతూ క్రమశిక్షణ గల కార్యకర్తగా ఈ స్థాయికి చేరుకున్నానని, కొంతమంది వాస్తవాలు ఇప్పటికైనా తెలుసుకోవాలని హితబోధ చేశారు. ఇటీవల కాలంలో తాము మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో తమ పనులపై మంత్రి నారా లోకేష్‌ను, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులును, కిలారి రాజేష్‌ను మరి కొంతమంది నేతలను కలవడం తప్పా అని ప్రశ్నించారు. ఏదేమైనా తాను చివరి వరకు టిడిపికే తన జీవితాన్ని అంకితం చేస్తానన్నారు.

వ్యక్తికి కత్తిపోట్లు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు బజార్ సెంటర్ కూడలిలో ఆదివారం ఆవుల సతీష్ అలియాస్ చిన్న బోగోలు బజాజ్ సెంటర్లో టీ దుకాణం నడుపుతున్న లక్ష్మయ్య అనే వ్యక్తిని కత్తితో పొడిచిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ బొజ్జ తెలిపిన వివరాల మేరకు.. ఆవుల సతీష్ అలియాస్ చిన్న మద్యం మత్తులో క్షణికావేశంలో టీ స్టాల్ లక్ష్మయ్యను కత్తితో పొడిచాడని, సంఘటనా స్థలానికి కొంత దూరంలో పోలీస్ వారు ఉండడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. బాధితుడు లక్ష్మయ్యకు మెరుగైన వైద్యం అందించే దుకు 108 సాయంతో కావలి ఏరియా హాస్పిటల్‌కు తరలించా మని, బోగోలు బజార్ సెంటర్‌లోని యువతకు మద్యం మత్తులో జరుగుతున్న నేరాలపై కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. సంఘటన స్థలంలో ఎస్ఐ సుధాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నోటీసు
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No.45/2023
IN E.P.No. 17/2023
IN O.S.No.24/2012
బిట్వీన్
గంటా మస్తానమ్మ ..... పిటీషనర్/ క్లయిమెంట్.
మరియు
వంకథార పద్మావతి మరియు 2 ఇతరులు
..... రెస్పాండెంట్లు
టు :
R2): చెరుకుపల్లి శ్రీనివాసరావు @ శ్రీను S/o పేరయ్య వయస్సు 41 సం.లు, హిందూ, వ్యాపారం.
R3): చెరుకుపల్లి లక్ష్మీ దేవి, @ లక్ష్మి W/o శ్రీనివాసరావు @ శ్రీను, వయస్సు 38 సం.లు, హిందు, గృహిణి.
R2 మరియు R3 ప్రస్తుత నివాసం ఇంటి నెం. 5-64(a), రాములవారి గుడిదగ్గర కాకర్లపాలెం గ్రామం, చుండి పోస్టు, వలేటివారిపాలెం మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,
పై నెంబరు అమలు దావాలో పిటీషనర్ క్లయిం పిటీషన్ దాఖలు చేయగా శ్రీకోర్టు వారు రెస్పాండెంట్స్ 2 మరియు 3 వారికి నోటీసులు ఆర్డర్ చేసియున్నారనియు, మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక ఆబద్దపు సంగతుల తో త్రిప్పి పంపుచున్నారనియు, శ్రీ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా నోటీసుజారీ కొరకు ఉత్తర్వులు జారి చేసి యున్నారు . కావున మీరు తేది. 23-10-2024 న ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెనని, లేని యెడల మీ పరోక్షమందు. పైపిటీషన్‌ను తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియ జేయడ మైనది.
// శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 23-10-2024.
చీరాల
తేదీ: 22-09-2024 ఇట్లు
K.S.S.ప్రసాద్, M.A., LL.M.
అడ్వకేట్, AP/1780/1998
చీరాల
సెల్ నెం.9440978934.

చిన్నారికి చేయూత

ప్రజాశక్తి-మర్రిపాడు

చిన్నారికి నగదు అందజేస్తున్న దృశ్యం

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి పలువురు ఆర్థిక చేయూత అందించారు. మర్రిపాడు గ్రామానికి చెందిన మస్తాన్ కుమార్తె హబీబా గత సంవత్సర కాలం నుండి కేన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉంది. కానీరుపేద కుటుంబం కావడంతో టీ దుకాణం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిలో చూపించుకోవడానికి ఆర్థిక స్థోమతలేక మంచానికే పరిమితమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న మర్రిపాడు ఆటో యూనియన్ సభ్యులు చిన్నారి చికిత్స కోసం రూ.7వేలు, అలాగే టిడిపి సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ సాహెబ్, కుటుంబ సభ్యులు రూ.25వేల ఆర్థికసాయాన్ని బాధిత చిన్నారి తండ్రికి అందజేశారు. మర్రిపాడుకు చెందిన మాడుపూరు సుబ్బరాయుడు అలియాస్ యూట్యూబ్ రాయుడు రూ.12వేలు, మిత్ర బృందం రూ.8వేలు కేన్సర్ బాధితురాలికి అందజేశారు. ఇరువురికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వెనుకబడిన మెట్టప్రాంత రైతులు పండించుకున్న సజ్జలు, వేరుశనగ పంటలకు ప్రభుత్వ వెంటనే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ కృష్ణారెడ్డిపల్లె రైతులతో కలిసి అధిక వడ్డీలతో వేసుకున్న మెట్ట రైతుల సజ్జ, వేరుశనగ పంటలను కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతాల్లో రైతుల పండించిన సజ్జ, వేరుశనగ పంటలను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు వేసుకున్న పంటకు గిట్టుబాటు ధర కల్పించి వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. ఇప్పటికే దళారీ వ్యవస్థతో రైతులు వేసుకున్న సజ్జ పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా దోపిడీ చేసి కొనుగోలు చేస్తున్నారన్నారు. వేరుశనగ వేసిన రైతులు మరింత దారుణానికి గురయ్యారని మండల వ్యవసాయ అధికారులు పట్టీ పట్టనట్టు ఉండడంతో వేసిన పంటను నిల్వ చేసుకోలేక అప్పులు తీర్చలేక కడప జిల్లాకు వెళ్లి సరైన గిట్టుబాటు ధర లేకపోయిన అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి రైతు వేసుకున్న ప్రతి పంటకు భరోసా కేంద్రాల ద్వారా సరైన గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రైతులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : నీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకులు దృష్టి పెట్టి సమస్యను త్వరితగతిన తీర్చాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రాముడుపాలెం గ్రామంలో సిపిఎం నూతన శాఖను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాముడుపాలెం శాఖ కార్యదర్శిగా గడప వెంకటేశ్వర్లు నియమించబడ్డారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్‌కె చాన్‌బాషా మాట్లాడుతూ రాముడుపాలెంలో ప్రధానంగా నీటి సమస్యతో పేద ప్రజలు బాధపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల కేంద్రంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పలువురు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలో ఆదివారం బస్టాండ్ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరాన్ ఎస్మానిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర జిలాని, పేమల వెంకటయ్య, కోకరుడు, గద్దర్ బాబు, శ్రీకాంత్, అశోక్, బాబ్జి, తదితరులు ఉన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక జవహర్ భారతి (మందాడి భాస్కర్‌రాజు) క్రీడా మైదానంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో గత 3 రోజులుగా జరుగుతున్న 'బాలలదినోత్సవ ఆటల పోటీలు 3వ రోజైన ఆదివారం జయప్రదంగా ముగిశాయి. స్విమ్మింగ్ పోటీల్లో విద్యార్థులు, పోటాపోటీగా ఉత్సాహంగా తలపడ్డారు. ఈ స్విమ్మింగ్ పోటీల్లో పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను, నైపుణ్యాన్ని చాటారు. బాలురు: 10 - 9 తరగతుల బాలుర కాకతీయ స్కూల్ నుండి ఎస్.కె. ఉమర్, ఆర్.ఎస్.ఆర్ స్కూల్ నుండి జి.గౌతమ్, విశ్వోదయ బాలుర హైస్కూల్ నుండి ఎస్.కె.అబ్దుల్లాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుచుకున్నారు. బాలికల విభాగంలో విశ్వోదయ బాలికల హైస్కూల్ నుండి సి.హెచ్.సువర్ణ, పి.భారతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. 7-8 తరగతుల బాలుర విభాగంలో విశ్వోదయ బాలుర హై స్కూల్ నుండి పి.గౌతమ్, రెడ్ ఫీల్డ్ నుండి ఆయుష్ మాలిక్, శ్రీచైతన్య స్కూల్ నుండి వై.సంతోష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. బాలికల విభాగంలో వి.జి.హెచ్.ఎస్. నుండి పి.గౌతమి, క్రాంతి స్కూల్ నుండి కుషాల్ దీపిక, వి.జి.హెచ్.ఎస్. నుండి సి.హెచ్. గాయత్రి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించుకున్నారు. వాలీ బాల్ ఫైనల్స్ హోరాహోరీగా విశ్వోదయ బాలుర హైస్కూల్ వర్సెస్ జి.వి. బా.హైస్కూల్ క్రీడాకారులు పోరాడి, విన్నర్స్ / రన్నర్స్‌గా గెలుపొందారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ డి.వినయ కుమార్ రెడ్డి, డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ డి.మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కె.తారారెడ్డి, ఆర్గనైజర్ వి.డి.ప్రసాద్ రెడ్డి, డా "ఆర్.మాల్యాద్రి పర్యవేక్షణలో కార్యనిర్వాహకులు సి.హెచ్.మణికంఠ, బ్రహ్మయ్య, శరీఫ్, టీవీ రమణ, జగన్నాథం పోటీల నిర్వహణలో సహకరించారు.

నిర్మాణ పనులు ప్రారంభం

కొబ్బరికాయ కొడుతున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలుగా నిర్మాణానికి నోచుకోక శిలాఫలకానికి పరిమితమైన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదివారం తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పనులకు నోచుకోకుండా శిలాఫలకానికే పరిమితమైన మున్సిపల్ కార్యాలయాన్ని తిరిగి తమ ప్రభుత్వంలో ప్రారంభించామన్నారు. అంతకుముందు రానున్న ఆరు నెలలలో నూతన భవనంలో మున్సిపల్ కార్యాలయాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, బుచ్చి పట్టణ, రూరల్ అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, ఎర్రరెడ్డి గోవర్దన్ రెడ్డి, సూరా శ్రీనివాసులు రెడ్డి, తాళ్ల స్వామి, వైష్ణవి, బచ్చా భాయ్, బండ్ల కొండయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ నూతన భవనాన్ని అన్ని హంగులతో పూర్తిస్థాయి సౌకర్యాలతో నిర్మించనున్నట్లు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యాలయ నిర్మాణం పునఃప్రారంభమైన సందర్భంగా ఆయన ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో శిలాఫలకానికి కార్యాలయ నిర్మాణ పనులు పరిమితమయ్యాయని తెలిపారు. ప్రస్తుత ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు తీసుకొని ప్రస్తుతం కోటి 75 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయించారన్నారు. మున్సిపల్ శాఖ పరిధిలోని అన్ని విభాగాలకు సౌకర్యవంతమైన కార్యాలయాన్ని నిర్మిస్తామన్నారు.

ఆశానికేతన్‌లో అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం తాళ్లపాలెం ఆశానికేతన్ ఆశ్రమంలోని అనాథ చిన్నారులకు ఆదివారం కావలి హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఫనిబాషా ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్. ఫనిబాషా మాట్లాడుతూ హ్యాపీ సేవాసంస్థ సహకారంతో చేవూరి. ప్రభువ్య తండ్రి అయిన చేవూరి.కోటయ్య జ్ఞాపకార్థం ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. ప్రతిఒక్కరూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. తదుపరి ఆశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యాసామగ్రి అందించారు. నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్, స్కేల్, ప్లేట్స్ అందించారు. కార్యక్రమంలో ఎం.ఎస్.ఓ. ఆశ్రమ నిర్వాహకులు ఆర్గనైజర్ సిస్టర్, లోక్ అదాలత్ సభ్యులు ఎం.వాణికొండారెడ్డి, దాతలు చేవూరి.ప్రభువ్య, చేవూరి.విజయ, సయ్యద్. నౌషద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరాలపై పోలీసులు దాడి

ప్రజాశక్తి-కోవూరు : కోడి పందేల స్థావరాలపై పోలీసులు ఆదివారం దాడి చేసి ద్విచక్ర వాహనాలు, ఆటో మూడు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ ప్రాంతంలో రహస్య ప్రాంతంలో కోడిపందాలు వేస్తున్నట్లు వచ్చిన సమాచారం రావడంతో కోవూరు ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌ల వారి సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఆరు కోడిపుంజులు ముగ్గురు పందెంరాయుళ్ల ఆరు ద్విచక్రవాహనాలు ఒక ఆటోను స్వాధీనం చేసు కొన్నామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రూ. 20వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పాతూరుకు చెందిన జలదంకి మోహన్‌రావు మనవరాలు వేమల వెంకటనూతన స్నేహిత చదువుకు నేడుకు ఆర్థికంగా ఇబ్బంది ఉన్నందువల్ల ఆదివారం స్థానిక ఎవిఎస్ కళ్యాణ మండపంలో అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా ఆధ్వర్యంలో రూ.20వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సహకారంతో వారిలో ప్రసాద్, చలువాది రఘురామ్, మామిడి రామకృష్ణ, డాక్టర్ శ్రీరామ్, మనోహర్ బాబు, వీరెడ్డి కిషోర్ గుప్తా, పొన్నూరు శ్రీనివాసులు, పబ్బతి సత్యనారాయణ, కర్నాటి వెంకట సుబ్బారావు, చైతన్య నల్లూరు వెంకటరమేష్, సాయికృష్ణ, బంగులూరు రఘుకుమార్ ఉన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-కావలి : ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని 38వ వార్డులో ఆదివారం ముసునూరు వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఇ సాయిరాం, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య కండ్లగుంట మధుబాబు నాయుడు, దేవబాల రవీంద్ర, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విరల్, సమ్మను వెంకట సుబ్బయ్య, కుట్టుబోయిన బ్రహ్మానందం పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-కావలి : ట్రంక్ రోడ్డుపై వ్యాపారులు కలిగిస్తున్న ట్రాఫిక్ అంతరాయ న్ని నివారించడానికి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి చర్యలు చేపట్టారు. రోడ్డు పక్కన, షాపుల ఎదుట వాహనాలను పార్క్ చేయకుండా విధిగా స్థలం కేటాయిస్తూ పోలీస్‌ను నోటీ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. బిపిఎస్ సెంటర్ లో జరుగుతున్న ఈ పనుల కార్యక్రమాన్ని ఎంఎల్ఎ బెకాయ దగ్గర పనులను ప్రారంభించారు.